క్లుప్తంగా

'నాయకుల కష్టాన్ని మర్చి పోను'



మంగపేట: నెల రోజుల నుంచి తన గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళల కష్టాన్ని తాను ఎప్పటికి మర్చి పోలేనని ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క అన్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గురువారం మండలానికి వచ్చిన సీతక్క కమలాపురం ఐఎన్‌టీయూసీ కార్యాలయానికి వచ్చి పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో జరిగిన ఓటింగ్ పరిస్థితిపై కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య ఇతర నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, మహిళలు సీతక్కను కలిసి గెలుపు ఖాయమని మండలంలో 05 వేల ఓట్ల మెజారిటీ వస్తుందని దీమా వ్యక్తం చేస్తూ టపాసులు పేల్చారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. తన విజయం సాధిస్తే మీఅందరి కృషి ఫలితమేనన్నారు. సీతక్క వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పటేల్, రాజకీయ సామాజిక వేత్త(న్యాయవాది)సాయిని నరేందర్, ఆపార్టీ నాయకులు చింతా పున్నారావు, పరమాత్మ, సురేష్, వేమ సురేష్, గూడబోయిన సురేష్, పెద్ది నర్సింహారావు, భగవాన్‌రెడ్డి, వల్లెపల్లి శివప్రసాద్, ఇస్సార్ పాల్గొన్నారు.


అయ్యప్పస్వామికి అభిషేకాలు



నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్పస్వామి ఆలయంలో 23వ మండల పూజలు కొనసాగుతున్నాయి. గురువారం అయ్యప్పస్వామికి అభిషేకాలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా గందె సంజీవరావు–సుజాత, డాక్టర్ గందె వెంకటేష్–కావ్య స్వాములకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్, మాదారపు చంద్రశేఖరం, దొడ్డ రవీందర్, శ్రీరాంతఈశ్వరయ్య, శ్రీరాముల శంకరయ్య, శింగిరికొండ వేణుగోపాల్, శ్రీరాముల కార్తీక్, భూపతి రాజశేఖర్, భరత్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు చేయూత





శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో తెలంగాణ జాగృతి యువజన నాయకుడు, సామాజిక సేవకుడు అమ్మ అశోక్ గురువారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వృద్ధులకు చేయూతనిచ్చాడు. పోలింగ్ కేంద్రానికి చేతుల్లో ఎత్తుకెళ్లి ఓటు వేయించాడు. శాయంపేట గ్రామంలో ప్రదీప్ ఎన్నికల ముగింపు సమయానికి ఒక నిమిషం ముందు వస్తున్న వృద్ధురాలిని ఓటు వేయించడానికి చేతులపై పోలింగ్ కేంద్రానికి ఎత్తుకెళ్లి ఓటు వేయించాడు.

ఓటు వేసి వస్తుండగా ప్రమాదం



గీసుకొండ: మండలంలోని కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి ఆర్చ్‌గేట్ సమీపంలో వరంగల్–నర్సంపేట రహదారిపై గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఖానాపురం మండలం రంగంపేటకు చెందిన వి.రవీందర్, ఆయన భార్య మానస, కుమారులు హర్షవర్ధన్, చైతన్య గ్రామంలో ఓటు వేసి వస్తుండగా సాయంత్రం వరంగల్ వైపు నుంచి వస్తున్న వారి బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో మానసకు తీవ్ర గాయాలు కాగా మిగతా వారికి స్వల్ప గాయాలు కాగా వారికి చికిత్స అందిస్తున్నారు. పోలీసుల సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

వాజేడు: పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరిన ఓటర్లు



ఏటూరునాగారం: కొండాయిలో క్యూలో ఓటర్లు



గోవిందరావుపేటలో బారులు తీరిన ఓటర్లు



ఏటూరునాగారం: రాంనగర్ లో క్యూలైన్లో ఉన్న ఓటర్లు



ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

ఏటూరునాగారం: ఏజెన్సీ ప్రాంతమైన ఏటూరునాగారంలో సీఘూ నీడలో ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటల నుంచి ఓటింగ్ ప్రారంభం కావడంతో ఓటర్లు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మండలంలోని 5 గొత్తికోయగూడాల నుంచి ట్రాక్టర్ల ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏటూరునాగారం: మండలంలోని 28 పోలింగ్ కేంద్రాలలో 23155 ఉండగా 18931 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్ని చోట్లా ఒక ఓటును మరోకరు వేయడంతో స్వల్ప ఘర్షణలు చోటు చేసుకున్నాయి. స్థానిక సీఐ మండల రాజు, ఎస్సై కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో కేంద్ర సీఆర్‌పీఎఫ్ బలగాలు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాల వద్ద మోహరించడంతో ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకొని వెనుదిరిగారు. ఆకులవారిఘణపురం పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు ఎక్కువ మంది కావడంతో ఎండలోనే నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

సీతక్క పరిశీలన

ఏటూరునాగారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ హెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న పోలింగ్ విధానాన్ని గురువారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క పరిశీలించారు. పోలింగ్ ను సక్రమంగా చేపట్టాలని పోలింగ్ అధికారులకు ఆయా పార్టీ ఏజెంట్లకు సూచించారు. మండల కేంద్రంలోని 50 పోలింగ్ బూత్‌లో ములుగు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ఓటు హక్కును దంపతులు కలిసి వినియోగించుకున్నారు. ఓటరు సరళిని పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను కోరారు.

వెంకటాపురం(కె): మండలంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతవారణంలో గురువారం జరిగాయి. మండలంలో 32 పోలింగ్ బూత్‌ల్లో సాయంత్రం నాలుగు గంటల వరకు 83.42 శాతం నమోదైయింది.

వెంకటాపురం(ఎం): మండలంలోని 23 గ్రామపంచాయితీల పరిధిలో గురువారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 31916 ఓటర్లకు గాను 40 పోలింగ్ బూతులు ఉండగా ప్రజలు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్నారు. మండల కేంద్రంలోని 103 పోలింగ్ బూతులో ఉదయం 7:30గంటలకే ఈవీఎం గంటపాటు మోరయించగా ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 8:30గంటలకు ఈవీఎంకు మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తెచ్చారు. మండలంలోని వెంకటాపురం, లక్ష్మీదేవిపేట, పాలంపేట పోలింగ్ స్టేషన్లను కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క పరిశీలించి ఓటింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. మండలంలోని నారాయణపురం గ్రామంలో మాజీ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్ తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండలంలోని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వెంకటాపురం ఎస్సై చల్ల రాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించగా జిల్లా ఎస్పీ గాష్ ఆలం సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో మండలంలోని పలు పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు.

వాజేడు: మావోయిస్టులు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించడంతో పోలీసులు భారీ ఎత్తున భద్రత కల్పించారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు మండలం వాజేడు కావడంతో దండకారణ్యం గుండా మావోయిస్టులు ప్రవేశించి ఎన్నికలకు విఘాతం కల్పించవచ్చని భావించిన పో లీసులు సరిహద్దు గుట్టలు, అడవుల వెంట భారీ ఎత్తున భద్రతగా కల్పించారు. ఓట్లు వేయాడానికి వచ్చే వృద్ధులను ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిన మూడు చక్రాల బండ్ల ద్వారా పోలింగ్ కేంద్రంలోకి అక్కడ ఉన్న సిబ్బంది తీసుకెళ్లి ఓట్లు వేయించారు. నూతనంగా ఓటు హక్కు రావడంతో యువతీ, యువకులు ఉత్సాహంగా ఓట్లను వేశారు. మండల కేంద్రంలోని 15వ నెంబర్ పోలింగ్ బూత్‌లో వాజేడు జెడ్పీటీసీ తల్లడి పుష్పలత ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలోని అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. మండలంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో ఒకటైన లింగాలలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. మండలంలో 86.01 పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. కామారం పీటీ పోలింగ్ కేంద్రంలో ఈవీప్యాడ్ పనిచేయకపోవడంతో గంట సేపు పోలింగ్ నిలిచిపోయింది. పోలింగ్ సరళిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క, బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి తన స్వగ్రామైన కాల్వపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మంగపేట: మండలంలోని 25 గ్రామ పంచాయతీల పరిధిలోని 46 పోలింగ్ కేంద్రాల్లో గురువారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలు ప్రశంతంగా ముగిశాయి. ఉదయం 05 గంటల నుంచి 07 గంటల వరకు పోలింగ్ అధికారులు ఏజంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి ఈవీఎం, వీవీప్యాట్‌లను సీల్ చేసి 07 గంటలకు పోలింగ్ ప్రారంభించారు. మండలంలోని 46 పోలింగ్ కేంద్రాల్లో 37887 టర్లు ఉండగా 29022 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, మండలం మొత్తంగా 77 శాతం ఓటింగ్ పోలయినట్లు సెక్టోరియల్ అధికారులు తెలిపారు. ఎస్సై గోదరి రవికుమార్ ఆధ్వర్యంలో ముగ్గురు ఏఎస్సైలు, సీఐ 300 మంది సిఆర్‌పిఎఫ్, సివిల్ పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

వలంటీర్ల సేవలు బేష్

దివ్యాంగులు, వృద్ధులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేసేందుకు ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వలంటీర్ల సేవలను ఓటర్లు కొనియాడారు. ఓటు హక్కు వినియోగించుకునే విదంగా వారని ఇంటి నుంచి ఆటోలలో పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చి, వీల్ చైర్‌లో పోలంగ్ కేంద్రం వద్దకు తీసుకువెళ్లి ఓటు వేసేందుకు సహాయకులుగా సేవలు అందించారు.



ఏటూరునాగారం: పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరిన ఓటర్లు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

గోవిందరావుపేట: మండలంలో పోలింగ్ మొదట మందకోడిగా జరిగిన మధ్యాహ్నం వరకు పుంజుకుంది. ఏజెన్సీ ప్రాంతం అయినందున సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ సమయం ముగియడంతో పోలింగ్ స్టేషన్‌లో ఉన్న ఓటర్లకు ఓటు వేయడానికి అనుమతి ఇవ్వడంతో ఓటర్లు క్యూ లైన్లలో వేచి ఉండి ఓటు వేసుకున్నారు. దీంతో పోలింగ్ సమయం ముగిసే సరికి 78 శాతం పోలింగ్ న మోదు అయినట్టు అధికారులు వెల్లడించారు. మండల కేంద్రంలోని పలు పోలింగ్ బూత్‌లను బరిలో ఉన్న అభ్యర్థులు బడే నాగజ్యోతి, సీతక్క, అజ్మీర ప్రహ్లాద్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ నిరంతరం పర్యవేక్షించారు.

నియోజకవర్గంలోని ప్రధాన పార్టీల జిల్లా అధ్యక్షులు సొంత గ్రామాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రంలోని చల్వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి ఓటు వేశారు.



ఏటూరునాగారం: చల్వాయిలోని పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లతో మాట్లాడుతున్న సీతక్క



గోవిందరావుపేట: ఓటింగ్‌లో పాల్గొన్న యువత



ములుగు: ఓటు హక్కు వినియోగించుకున్న జెడ్పీటీసీ భవని



గోవిందరావుపేట: ఓటు హక్కు వినియోగించుకున్న అశోక్ దంపతులు



వాజేడు: ఓటు వేయడానికి చంటి పిల్లలతో వస్తున్న దంపతులు



వాజేడు: పోలింగ్ కేంద్రంలో వైద్య సిబ్బంది



వెంకటాపురం(కె): వీరభద్రవరంలో వృద్ధులను పోలింగ్‌కు తీసుకెళ్తున్న సీఆర్‌పీఎఫ్ సిబ్బంది



వెంకటాపురం(కె): సూరవీడు సమీపంలో భద్రతను పరిశీలిస్తున్న ఎస్సై తిరుపతి రావు



గోవిందరావుపేటలోని పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పస్రా ఎస్సై షేక్ మస్తాన్



మంగపేట పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు పరిశీలిస్తున్న ఎస్సై రవికుమార్



ఎస్ఎస్ తాడ్వాయి: ఓటు హక్కు వినియోగించుకున్న మహిళలు



వాజేడులో..





పోలింగ్ బూత్ లో వృద్ధులను వీల్ చైర్‌లో తీసుకెళ్తున్న పంచాయతీ సిబ్బంది



ఏటూరునాగారం: దివ్యాంగురాలిని ఎత్తుకొని వస్తున్న యువకులు



ఏటూరునాగారం: ఎక్కెలలో లైన్‌లో ఉన్న గొత్తికోయలు



ఏటూరునాగారం: పోలింగ్ చీటిని అందజేస్తున్న బీఎల్ఓ సరోజ



వెంకటాపురం(ఎం): విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ గాష్ ఆలం



ఏటూరునాగారం: పరస్పర నినాదాలు చేసుకుంటున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు



ఏటూరునాగారం: 46 పీఎస్‌లో క్యూలైన్‌లో ఉన్న ఓటర్లు



ఏటూరునాగారం: 45 పీఎస్ దగ్గ ఓటర్లను క్యూలో ఉండాలని చెబుతున్న సీఐ రాజు



మల్లూరులో మాక్‌పోలింగ్ నిర్వహించి వీవీ ప్యాట్‌కు సీల్ వేస్తున్న ఎన్నికల సిబ్బంది



ఏటూరునాగారం: ట్రాక్టర్‌లో తరలిస్తున్న గంటలకుంట ఓటర్లు



ఏటూరునాగారంలో పోలింగ్ బూత్ వద్ద బారులు దీరిన ఓటర్లు



వెంకటాపురం(ఎం): ఈవీఎం మొరాయించడంతో వేచి ఉన్న ఓటర్లు



ఏటూరునాగారం: ఈవీఎంలతో ములుగుకు తరలివెళ్తున్న పోలింగ్ సిబ్బంది



ఏటూరునాగారం: చిన్నపిల్లలతో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు



వాజేడు: గుమ్మడి దొడ్డి పోలింగ్ కేంద్రం వద్ద అధికారులు